

మంట పెట్టిన మంత్రి పదవి 2లో


APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com




చిత్ర పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం 2లో


ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 23-04-2025 | సంపుటి : 15 | సంచిక : 264 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి





# కాశ్మీర్‌లో కాల్పులు

- పర్యాటకులపై పేట్రేగిన ముష్కరులు
- కాల్పుల్లో 27 మంది మృతి
- మరో 20 మంది పరిస్థితి విషమం

**శ్రీనగర్- నీలగిరివార్త :**
జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. హిందూ పర్యాటకులు లక్ష్యంగా జరిపిన కాల్పుల్లో 27మంది బలయ్యారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యటకులను అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. అనంతరం విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా.. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమాచారం. తొలుత మృతుల సంఖ్య


మిగతా 2వ పేజీలో...


# రేవంత్.. సారీ చెప్పు

- కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు
- మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం
- అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం
- లగచర్ల బాధితులకు న్యాయం చేయాలి
- లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం
- మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక



**హైదరాబాద్- నీలగిరివార్త :**
కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస-్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్‌ఆర్‌సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తున్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపివేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ-ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైల్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్


మిగతా 2వ పేజీలో...


# ఇంటర్ ఫలితాలు విడుదల

- మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు
- ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు.మంగళవారం మధ్యాహ్నం 12



గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్,


మిగతా 2వ పేజీలో...


# హిరోషిమాను సందర్శించిన సిఎం

- అణుదాడి మృతులకు నివాళి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం జపాన్‌లో బిజీబిజీగా గడిపారు. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా జపాన్ వెళ్లిన తెలంగాణ రైజింగ్ టీమ్ హిరోషిమా నగరాన్ని సందర్శించింది. సీఎం రేవంత్రెడ్డి మంత్రి శ్రీధరాబాబుతో కలిసి జాతిపిత, శాంతిదూత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హిరోరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అటామిక్ బాంబ్ డోమ్‌ను వారు సందర్శించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణు బాంబు దాడిలో మరణించిన వారి స్మృతి చిహ్నం వద్ద పూలమాల వేసి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. హిరోషిమా అసెంబ్లీని కూడా సందర్శించారు. సిఎం రేవంత్ బృందం జపా-న్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ-,



పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు. 'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టుబడులకు కాకుండా పరస్పర


మిగతా 2వ పేజీలో...




# సౌదీలో మోదీ!

- సౌదీ పర్యటనకు భారత ప్రధాని
- జెట్ ఫైటర్లతో ఘనంగా స్వాగతించిన సౌదీ

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటు చేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. దీనికి


మిగతా 2వ పేజీలో...


# ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి పనిచేయండి

- భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే
- ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి
- కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ప్రభుత్వ ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశా-రు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్‌సకు



సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవె-న్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికి ముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ- తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 605


మిగతా 2వ పేజీలో...


# రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్- నీలగిరివార్త :**
నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్



పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే


మిగతా 2వ పేజీలో...


# భారత్‌తో వాణిజ్య ఒప్పందం బలోపేతం

- ఇరు దేశాలు పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి
- రాజస్థాన్ పర్యటనలో యూఎస్ వైస్ వాన్స్ వెల్లడి

**జయపుర- నీలగిరివార్త :**
భారత్‌తో వాణిజ్య ఒప్పంద చర్చలకు రోడ్‌మ్యాప్ ఖరారైందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. మన బంధాన్ని బలోపేతం చేసుకోవడానికే మేం ఇక్కడకు వచ్చామని వాన్స్ స్పష్టం చేశారు. మీరు ఇలాగే చేయాలని అని



పాఠాలు చెప్పడానికి మేం రాలేదని కూడా స్పష్టం చేశారు. రాజస్థాన్ రాజధాని


మిగతా 2వ పేజీలో...




# నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

- మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

**హైదరాబాద్, నీలగిరివార్త :**
హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్‌ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కౌంటింగ్‌కు ఏర్పాట్లుచేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల


మిగతా 2వ పేజీలో...




# చిత్ర పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం

**గద్దర్ అవార్డుల ఏర్పాటు అందుకే: భట్టి**

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలుగు చిత్రాలను మాత్రమే కాదు.. ఉర్దూ చిత్రాలను కూడా ప్రోత్సహిస్తామని తెలిపారు. గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డులపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ గుండె చప్పుడును తన పాటల ద్వారా విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్. చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ గద్దర్ బాణి, పాటలను అనుకరిస్తారు. గద్దర్ తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. ఆయన పేరు మీద అవార్డులు ప్రదానం చేయడం హర్షణీయం. హైదరాబాద్‌లో జరిగే చలన చిత్ర అవార్డులు ఘనంగా నిర్వహించాలి. అందుకు కావాల్సిన సహాయ సహకారాలను ప్రభుత్వం నుంచి అందిస్తామని అన్నారు. జూన్ 14న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు. హెచ్ఐసీసీ వేదిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఇస్తున్న ఈ పురస్కారాల ఎంపిక కోసం 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పా-టైంది. జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లు రాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు ఇటీవల వెల్లడించారు. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ప్రస్తుతం జ్యూరీ సభ్యులు పరిశీలిస్తున్నారు.

## ధరణి భారంగా మారడంతోనే భూభారతి

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**భువనగిరి- నీలగిరివార్త :** ధరణి పోర్టల్ ప్రజలకు భారంగా మారిందని, అందుకే భూ భారతి తీసుకొచ్చాం అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇక, నలుగురు వ్యక్తులు చేసిన చట్టమే ధరణి.. ధరణి పోర్టల్ అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదని ఆరోపించారు. యాదాద్రి జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ భారతి చట్టం అందరి ఆమోదయోగ్యంతో చేశామని తేల్చి చెప్పారు. మే 1వ తేదీ నుంచి 28 జిల్లాలోని ఒక్కో మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేసుకుని అమలు చేస్తాం అని మంత్రి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇక, రాష్ట్రంలో భూమి లేని నిరు పేదలకు ఇందిరమ్మ భూమీ పట్టాలు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదు.. కానీ, వీఆర్ఓ వ్యవస్థ రద్దు చేశాడని మండిపడ్డాడు. అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ భూ భారతి పోర్టల్ వాళ్ల ప్రతి ఒక్కరు సులభంగా భూ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు.

## ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

- రాష్ట్రపతిని నిర్దేశించే అధికారం సుప్రీంకులేదు
- తన వ్యాఖ్యలను సమర్థించుకున్న ఉపరాష్ట్రపతి

**న్యూఢిల్లీ :** చట్టాలు చేయడం, సమస్యలు చర్చించడం ద్వారా పార్లమెంట్ మన ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన సంస్థ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. అన్నింటికీ పార్లమెంటును మించినది ఏదీ లేదని.. పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా.. మూడు నెలలోపే ఆ బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం అని..రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టు-బడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం తాను మాట్లాడిన ప్రతి మాట.. అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది.. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంపై ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మ-రోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైంది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. పార్లమెంటే అన్నింటికీ సుప్రీం అని తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివాదంగా మారింది. నిర్ణీత గడువులోగా రాష్ట్రపతి సమ్మతి తెలపాలని తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా వక్ఫ్ చట్టం తదుపరి విచారణ వరకు వాయిదా వేసింది. ఈ నిర్ణయాలే అధికార పెద్దలకు కోపం పుట్టించింది. ఉప రాష్ట్రపతి దగ్గర నుంచి బీజేపీ నేతలంతా సుప్రీం ధర్మాసనంపై విరుచుకు పడుతున్నారు. సుప్రీంకోర్టే ఆదేశాలు ఇస్తే.. ఇక పార్లమెంట్ మూసేసుకోవడం బెటర్ అంటూ ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నేతల వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. సుప్రీంకోర్టును బీజేపీ నేతలు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు.

## సిఐడి కార్యాలయానికి మాజీ చీఫ్ పిఎస్ఆర్

**విజయవాడ:** ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులను పోలీసులు విజయవాడలోని సీఐడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. ముంబయి నటి జత్వానీ కేసులో మంగళవారం ఉదయం ఆయన్ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. పీఎస్ఆర్ ఆంజనేయులతో పాటు- పలు కీలక పత్రాలను పోలీసులు వెంట తీసుకొచ్చారు. జత్వానీ కేసు వ్యవహారంలో ఆయన్ను లోతుగా విచారించనున్నారు. మరోవైపు పీఎస్ ఆర్ ఆంజనేయులపై మరో కేసు నమోదైంది. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఉన్న కేఆర్ సూర్యనారాయణను తుపాకీతో బెదిరించారంటూ గుంటూరు సీఐడీ పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు.

# మంట పెట్టిన మంత్రి పదవి

- చెన్నూరు అంటే చిన్నచూపు ఎందుకో?
- మాజీ మావోయిస్టులకు ఆయుధంగా మారుతున్న ఎమ్మెల్యేల వైరం
- అలజడి సృష్టించే లక్ష్యంగా జిల్లాలో మాజీలు

**నీలగిరి వార్త - ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్ :** మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు నియోజక వర్గాల ఎమ్మెల్యేల నడుమ మంత్రి పదవి పెట్టిన మంట అంత ఇంత కాదు. అధిష్టానం మౌనం ఎమ్మెల్యేల మాటల యుద్ధంతో నిజమైన అభిమానుల నడుమ అంతర్ యుద్ధానికి ప్రస్తుతం అంకురార్పణ జరిగింది అంటున్నారు ప్రజలు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల అనంతరం వంశీకృష్ణ గెలుపు విజయోత్సవ వేడుకలు ముగిసిన మూడు నెలల వ్యవధిలో మూడు నియోజకవర్గంలైనా మంథని, రామగుండం, మంచి ర్యాలలో వర్గాలు వర్గ పోరాటాలకు వేదికగా మారాయి. నియోజకవర్గలలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా దళిత సెగ్మెంట్ లైనా చెన్నూరు, బెల్లంపల్లి మినహా మిగిలిన నియోజక వర్గాలకు మంత్రులు, ఉప ముఖ్యమంత్రి రావ దం అనేది సర్వసాధారణంగా మారింది. గత సంవత్స రం వర్షాభుత-ువు సమయంలో రామగుండం వేదికగా నిర్వహించిన సమావేశానికి ఉప ముఖ్యమంత్రి హాజరు కావడం అనంతరం చెన్నూరు నియోజకవర్గనికి రావా ల్సిన సందర్భంలో రాకపోవడంతో ఎమ్మెల్యే నడుమ నువ్వా నేనా అనే వేర్పాటువాద అంశం మొదటి సారి వెలుగులోకి వచ్చింది. నవంబర్ నెలలో మంచిర్యాల జిల్లా కేంద్రానికి మంత్రుల రాకతో స్థానికంగా కార్య కర్తల మనస్సులో అప్పటి వరకు ఉన్న ఆగ్రహజ్వాలలు తీవ్ర స్థాయిలో



మంథనికి అంటుకున్నాయి. ఇటీవల మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ సాక్షిగా అధిష్టానం అలసత్వం మంత్రుల మౌనం ఎమ్మెల్యేల మధ్య మరింత దూరం పెంచాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు కోసం బహిరంగ సభలు ఏర్పాటు చేసి సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని శ్రమించడంలో ఎంత నిజం ఉందో, అలాంటి సభలు సమావేశాలు లేకుండా తీవ్రమైన సవాలు ప్రతి సవాల నడుమ గడ్డం వివేక్ వెంకటస్వామి సింగిల్ హ్యాం డ్‌తో చెన్నూరు ప్రజల దివ్య దీవెనలతో గెలుపొం దారన డంలో అంతే నిజం ఉంది. పార్టీ గుర్తులతో కాకుండా రాజకీయ పీడనకు గురైన బాధితుడైన వివేక్ వెంకటస్వామినీ ఆదరించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బలాన్ని ఇస్తే అలాంటి చెన్నూరు నియోజకవర్గంలో మం త్రులు అడుగు పెట్టకపోవడం ప్రజల పట్ల మంత్రులు చూపే వివక్ష తప్ప మరొక్కటి కాదు అంటున్నారు నియోజకవర్గ ప్రజలు. ఒకే కుటుంబం అని ప్రకటిం చుకునే కాంగ్రెస్ పార్టీలో ఎంపీ వంశీకృష్ణ ఫ్లెక్స్‌లు తొలగించడం చూస్తే విరామం ఎరుగని విభేదాలకు వం చనాలకు సింహద్వారంల పార్లమెంట్ సెగ్మెంట్ అని అంటున్నారు యువత.

**మాజీ మావోయిస్టులకు ఆయుధంగా మారుతున్న ఎమ్మెల్యేల వైరం..**

ఉద్యమ పార్టీగా అధికారంలోకి వచ్చిన కేసీఆర్ గడిచిన పదేళ్ల గులాబీ పాలనలో నరహంతక మాజీ నక్సలైట్లుకు అత్యధిక ప్రాధాన్యతలు ఇచ్చారు అనడానికి అద్దం పడుతుంది రాజకీయ పదవులు గుర్తింపు. కోల్ బెల్ట్ లో అలాంటి నేతలకు గుర్తింపు రావడంతో వారి సానుభూతి పరులు, మాజీ మావోయిస్టులకు అధికారం ఆయుధంగా మరి హద్దు అదుపు లేకపోవడంతో ప్రజలు కనిపించని అణచివేతకు గురైన ఘటనలు లేకపోలేదు. రేవంత్ రెడ్డితో మార్పు సాధ్యం అని భావించిన ప్రజలు కోల్ బెల్ట్ వ్యాప్తంగా ప్రేమతో గుండెలకు హత్తుకున్న గులాబీని విసిరేసి కాంగ్రెస్ అధికారం అందించారు. అప్పటి వరకు గులాబీతో లబ్ధి పొందిన వారు అందరూ ప్రజల విప్లవాత్మక నిర్ణయాలకు మేమే కారణం అంటూ హస్తంతో దోస్తీ చేస్తూ ప్రజలను మరోమారు దోచుకోవడం, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులపై మావోయిస్టుల ప్రకటనలు చేయడం కనిపిస్తుంది. ప్రశ్నించిన వ్యక్తులు పై మాజీ మావోయిస్టుల అనుచరులు వేరు వేరు సాకులతో దాడులు చేయడం బాధ్యతగల శాఖల అంగవైకల్యానికి నిదర్శనం. మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేల మధ్య పెరిగిన దూరం నేపథ్యంలో ఎమ్మెల్యేల వ్యక్తిగత విషయాలు సంపూర్ణంగా తెలిసిన అత్యంత సమీప వ్యక్తులు, కొందరు నాయకులచే నిరంతరం అసాంఘిక శక్తులైనా మాజీ, అర్బన్ మావోయిస్టులు సమాచారం తెలుసుకొని నియోజకవర్గంలో పాలు అలజడిలు సృష్టించేందుకు ఎమ్మెల్యేలను గుప్పెట్లో పెట్టుకునేందుకు మాస్టర్ మైండ్ గేమ్ ఆడుతున్నట్లు కనిపిస్తుంది.

# ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన



ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయేషన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు- చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటింగ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

# ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి పనిచేయండి

మొదటిపేజీ తరువాయి..

మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఏ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం



చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్.. సారీ చెప్పు

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ-, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు- కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు.రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం బలోపేతం

మొదటిపేజీ తరువాయి..

జైపుర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో అలా జరిగింది. తక్కువ వేతనాలకు కార్మికులను అందించే దేశంగా భారత్‌ను గత ప్రభుత్వాలు చూశాయి. విమర్శలు చేశాయి. మన రెండు దేశాలు శ్రామిక శక్తిని గౌరవించే భాగస్వాములని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వం ఇదే. మోదీకున్న ప్రజామోద రేటింగ్‌లు నాకు అసూయ కలిగించేలా ఉన్నాయి. ఇదే విషయాన్ని మోదీ వద్ద ప్రస్తావించాను. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌లు విధించిన త-రుణంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న వాన్స్ వాణిజ్య ఒప్పందం దిశగా ప్రధాని మోదీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. వాణిజ్య చర్చలకు సంబంధించిన నిబంధనలను అమెరికా, భారత్ అధికారికంగా ఖరారు చేశాయి. ట్రంప్-మోదీ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా ఇది కీలక అడుగని నేను భావిస్తున్నాను. మన దేశాల మధ్య ఒప్పందానికి ఇది రోడ్‌మ్యాప్‌గా మారనుందని వాన్స్ అన్నారు. అమెరికాతో పాటు- భారత్ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటు-న్నారు. మన రెండు దేశాల భాగస్వామ్యం వృద్ధి చెందాలన్నదే ట్రంప్ ఆకాంక్ష. ఇక భారత శిల్పాకళా నైపుణ్యం నన్ను అబ్బురపరిచింది. భారత్.. చరిత్ర, సంప్రదాయాలతో సుసంపన్నమైంది. భవిష్యత్తు పట్ల భారత్ దార్శనికత మెచ్చుకోదగినది. అభివృద్ధి చెందేందుకు భారత్‌లో ఎన్నో అవకాశాలున్నాయి. అలాగే ఏదో సాధించాలనే తపన భారతీయుల్లో అధికం అని వాన్స్ కొనియాడారు. కాగా.. అమెరికాకు వివిధ దేశాల నుంచి వచ్చే దిగుమతులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పన్నుల మోత మోగించిన సంగతి తెలిసిందే. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని.. అయితే కనీసం 10శాతం సుంకం చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు.

## కాశ్మీర్‌లో కాల్పులు

మొదటిపేజీ తరువాయి..

తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ.. ప్రస్తుతం 27కి చేరినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. కాల్పుల ఘటనతో పహల్గాం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యటకులు సైతం సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గందేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడారు. అమిత్ షా ఉన్నత-స్థాయి విచారణచేపట్టారు. అనంతరం ఆయన ఘటనా స్థలికి బయలు దేరారు.

## హిరోషిమాను సందర్శించిన సిఎం

మొదటిపేజీ తరువాయి..

సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టు-గా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను మంత్రి స్వాగతించారు. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ-, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయని అన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు.

## రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

మొదటిపేజీ తరువాయి..

నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు- గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## సౌదీలో మోదీ!

మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది. ప్రధాని రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌ల నడుమ ఇటీ-వల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జెడ్డాలో ల్యాండ్ అయ్యారు. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఈ రోజు, రేపు పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నానుని చెప్పారు. మోదీ ఆ దేశానికి వెళ్లడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇటీవల సౌదీతో మనబంధం బలోపేతం కావడంతో మోడీకి ఆదరణ పెరుగుతోంది.

## నేడు హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ అఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది. పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది..

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# 10 కోట్లతో అగ్రహారం కాలేజ్‌కి బాలికల హాస్టల్ మంజూరు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో**

**నెరవేరిన ఎన్నో ఏళ్ల కల హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని అగ్రహారం డిగ్రీ కళాశాలలో బాలికల హాస్టల్ నిర్మాణానికి 10 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఎడ్యుకేషన్ కమిషనర్ ఉత్తర్వుల జారీ చేశారు కాగ గతంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భం గా కలశాల ప్రిన్సిపల్ విద్యార్థినీలు కళాశాలలో హాస్టల్ వసతి సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని హాస్టల్ నిర్మాణం చేయ వలసిందిగా కోరుతూ వినతి పత్రం అందజేయగా వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి బాలికల హాస్టల్ నిర్మాణం చేపట్టవాల్సిందిగా కోరగా తక్షణమే స్పందించి హాస్టల్ నిర్మాణం కోసం 10 కొట్లు నిధులు మంజూరు చేయించడం జరిగింది. కాగా బాలికల హాస్టల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆగని లోన్ ఫైనాన్సియర్ల వేధింపులు

**బాధితుల ఆందోళన**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లాలో ఫైనాన్స్ కంపెనీల వేధింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. దేవునిపల్లిలోని ఓ ఫైనాన్స్ కాల్‌సెంటర్ ఏజెంట్.. భార్యాభర్తలను దుర్భాషలాడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కామారెడ్డి మండలం గుర్గుల్ గ్రామానికి చెందిన అనిత రెండేళ్ల క్రితం ఓ ఫైనాన్స్ కంపెనీలో రూ.1.75 లక్షల రుణం తీసుకుంది. రెగ్యులర్‌గా కడుతున్నప్పటికీ ఏప్రిల్ మాసంలో 15 రోజులు లేటయ్యింది. దీంతో కాల్‌సెంటర్ ఏజెంట్ తమకు ఫోన్ చేసి వేధింపులకు గురిచేశారని బాధితురాలు ఆరోపించింది. తరచూ ఫోన్లు చేస్తూ భార్యభర్తలను దుర్భాషలాడారని వాపోయింది. కాల్‌సెంటర్‌కు వచ్చి ఫిర్యాదు చేసేందుకు రాగా.. అక్కడ కూడా తమపై తిట్ల పురాణం అందుకున్నాడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆటో డెబిట్ కావట్లేదని చెప్పినా..**

పాల్వంచ మండలం ఇసాయిపేట గ్రామానికి చెందిన ఉప్పు చంద్రశేఖర్ అదే ఫైనాన్సులో కారు కోసం రూ.5 లక్షలు రుణం తీసుకున్నాడు. 14 నెలలుగా రెగ్యులర్‌గా కిస్తీ కడుతున్నాడు. చివరి ఈఎంఐ రెండురోజులు ఆలస్యం కావడంతో కాల్‌సెంటర్ ఏజెంట్ ఫోన్‌చేసి దుర్భాషలాడాడని వాపోయారు. ఈ ఇద్దరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

# మునిసిపల్ పర్మిషన్ లేకుండా ప్రహరీ గోడ నిర్మిస్తున్నారు

**మాకు న్యాయం చేయాలి**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

మునిసిపల్ పర్మిషన్ లేకుండా ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని, కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ కాపీని తీసుకురావడం జరిగిందని, అయినా కూడా పట్టించుకోకుండా ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని , ప్రహరి గోడ నిర్మించినప్పుడల్లా మేము అడ్డుకోవడం జరుగుతుందని చిదుగు హేమలత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చిదుర హేమలత మాట్లాడుతూ కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డు రామేశ్వర పల్లి గ్రామ శివారులో సర్వే నంబర్ 85లో రెండు ఎకరాల 28 గుంటల భూమి కలదనీ ,సర్వేనెంబర్, 85లో బుర్ర జ్యోతికి ఎకరం భూమి కలదు, మొత్తం మా ఫ్యామిలీకి కలిపి మూడు ఎకరాల 28 గుంటల భూమి కలదనీ, అయితే జీవదాన్ కాన్వెంట్ వారు ఎలాంటి మున్సిపల్ పర్మిషన్ లేకుండా మా భూమిలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని గత 30 రోజులుగా , మా భూమిలో జీవదాన్ కాన్వెంట్ వారు మా భూమిని కబ్జా చేసి మా భూమిలో ప్రహరి గోడ నిర్మిస్తున్నారని ,మున్సిపల్ నుండి కమిషనర్ ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని చెప్తున్నారని , కమిషనర్ చెప్పిన కూడా ప్రహరి గోడ నిర్మిస్తున్నారని, వారికి ఇప్పటివరకు రెండు సార్లు నోటీసులు పంపించడం జరుగుతుందనీ కమిషనర్ చెప్పడం జరిగిందని,మేము కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ కాఫీ తీసుకవచ్చిన కావాలని మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, జీవదన్ కాన్వెంట్ వారు మా భూమి కబ్జా చేసి ప్రహరి గోడ నిర్మిస్తుంటే , దేవునిపల్లి పోలీసులు వారికి సపోర్ట్ చేస్తున్నారనీ మా భూమినీ కబ్జా చేసి ప్రహరి గోడ నిర్మిస్తున్నటువంటి వారిని పోలీస్ స్టేషన్కు పిలిపించడం లేదని ,నాన్ను పోలీస్ స్టేషన్కు రావాలని అంటున్నారని , ఇప్పటికి మూడుసార్లు వెళ్ళడం జరిగిందని దయచేసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు.




NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

బుధవారం 23-4-2025






# ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా మంగళవారం రామారెడ్డి, బిక్నూర్ రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకు రావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చుని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ






చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్‌కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి వివరించారు. గత ధరణీ లో 33 మాడ్యూల్స్ ఉండేదని, ఈ భూ భారతి చట్టంలో కేవలం 6 మాడ్యూల్స్ తో భూముల యాజమానుల సమస్యలు తీర్చడానికి వీలు కలుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు ప్రోవిజన్ లేదని, కేవలం సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని తెలిపారు. భూభారతి చట్టంలో తహసీల్దార్ నిర్ణయించిన వాటిపై అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉందని, ఆర్డీఓ ఇచ్చిన ఆదేశాలకు అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, ఒక వేళ కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చని తెలిపారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి బిక్నూర్ సదస్సులో మాట్లాడుతూ, రైతుల సమస్యలు తీర్చడానికి ప్రభు త్వం భూ భారతి చట్టం తీసుకు రావడం జరిగిందని, ఈ చట్టం ద్వారా రైతుల సమస్యలు తీర్చాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సదస్సులో ఆయా మండల తహసీల్దార్లు,ఎంపీడీఓలు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో సైతం గ్రాడ్యుయేషన్ డే

**ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో ఈవెంట్స్**

**శివాజీ నగర్ హనుమాన్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే**

**మూడు నుండి ఆరు సంవత్సరాల చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి**

**దేవరకొండ ఐసిడిఎస్ సూపర్వైజర్ ముశిని విజయలక్ష్మి**

దేవరకొండ నీలగిరి వార్త

పోషణ పక్షం లో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని శివాజీ నగర్ లో గల 11 వ, హనుమాన్ నగర్ లోని 12 వ, అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు గ్రేడ్యేషన్ డేని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ అంగన్వాడి సూపర్వైజర్ ముసిని విజయలక్ష్మి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో





గ్రాడ్యుయేషన్ డే ని నిర్వహించామని తెలిపారు. మూడు నుండి ఆరు సంవత్సరాల చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలలో ఫ్రీ స్కూలు నిర్వహిస్తున్నామని చిన్నారులకు ఆటలు పాటలతో పాటు మేధా శక్తిని జ్ఞాపకశక్తిని పెంచే విధంగా అంగన్వాడి కేంద్రాలలో బోధన నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు భిన్నంగా తమ పాఠశాలలో అనేకమైన ఈవెంట్స్ నిర్వహిస్తూ ఆట బొమ్మలతో చిన్నారులను ఆడిస్తూ పాడిస్తూ విద్యాను అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలోని విద్యార్థినీలకు చిన్నారులకు యూనిఫామ్స్ బుక్స్ భోజనం తో పాటు న్యూట్రిషన్ ఫుడ్ ను అందిస్తున్నామని అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులు చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో బట్టి స్కూలు యూనిఫామ్స్ ఫీజుల పేరిట వేల రూపాయలు నర్సరీ టు ఫస్ట్ క్లాస్ వరకు వసూలు చేస్తున్నారని వాటికి భిన్నంగా అంగన్వాడీ కేంద్రాలలోనే చిన్నారులు తర్ఫీదు పొందుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రథం ఎన్జీవో మాస్టర్ ట్రైనర్ ఏ. పద్మ, 11వ వార్డు అంగన్వాడీ టీచర్ టి. పద్మ, జి. వినోద, ఆయాలు ఆసియా బేగం, సులోచన, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒకేసారి రెండు చలివేంద్రాలు ప్రారంభం

**చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ**






దేవరకొండ నీలగిరి వార్త

ప్రయాణికుల బాటసారుల సౌకర్యార్థం చల్లటి మంచి నీటిని అందించడం కోసం పట్టణంలో రెండు చలివేంద్రాలను ఒకేసారి ప్రారంభించామని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వాస్కుల సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ కొత్త బస్టాండ్, నీల పాండురయ్య దుకాణం వద్ద మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఇప్పటికే కోర్టు ,ఎల్ఐసి ఆఫీసు, వద్ద గత వారంలో చలివేంద్రాలని ప్రారంభించామని ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. లయన్స్ క్లబ్ నియోజకవర్గ వ్యాప్తంగా విద్య వైద్య ఆరోగ్య రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఎందుకు సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు , ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, డాక్టర్ పి జె సామ్సన్, తిప్పర్తి రుక్మారెడ్డి , వనం శ్రీనివాస్ , బెజవాడ నరేందర్, ఎస్.రాము చౌహన్, నీల రవికుమార్, సముద్రాల ఆనంద్ , వేణుగోపాల చారి, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# పిల్లలకు జింక్ ఫుడ్ అలవాటు చేయరాదు

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఏప్రిల్ 2025,8 నుంచి ఏప్రిల్ 22 వరకు జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా 40 డివిజన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కరీమాబాద్ 41 డివిజన్ ఉర్సు ఉన్నత పాఠశాల నందు ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి ఆధ్వర్యంలో పౌష్టికాహారము ఆరోగ్యము గురించి పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించటం జరిగింది . సందర్భంగా సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ పిల్లలు బయట చిరుతిళ్లు జింక్ ఫుడ్డు చాక్లెట్లు బిస్కెట్లు కురుకురేలు తినకుండా ఇంట్లో ఆహార పదార్థాలైన బొబ్బర్లు



శనగలు పల్లీలు నువ్వుల పట్టిలు పల్లి పట్టీలు వివిధ రకాల పప్పు దినుసులతో తయారు చేసిన ఆహార పదార్థాలతో పాటు కాలానుగుణంగా లభించే రేగుపండ్లు జామ బొప్పాయి మామిడి అరటి మొదలగు పండ్లను తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలచే పోషణ పక్షం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి పూస రామ్ ఉపాధ్యాయులు ఏఎన్ఎం శారద ఆషాలు అంగన్వాడి టీచర్లు జయ మమత సుజాత సుహాసిని ప్రమీల స్వర్ణలత శ్రీలత సునీత రాధా సవిత ఆయాలు పిల్లలు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ 327 ఎంప్లాయిస్ యూనియన్

### జిల్లా అధ్యక్షులు ఉప్పారు నర్సింగం






**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఏప్రిల్ 22:**
తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 మెదక్ డివిజనల్ సర్కిల్ కు ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏనుగుల శ్రీధర్ కంపెనీ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా ప్రెసిడెంట్ గా ఉప్పారు నర్సింగం, జిల్లా సెక్రెటరీ కే మోహన్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్యాల యేసయ్య, జిల్లా ట్రెజరీ గా నాస్కంటి యాదగిరి,గెలిచినట్లు రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుల శ్రీధర్ ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ నరసింగం మాట్లాడుతూ తన గెలుపునకు కృషి చేసిన యూనియన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. యూనియన్ కోసం సంఘ సభ్యులకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యులు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ఎన్నికల్లో వెంకటేశం,చంద్రశేఖర్, పరమేశ్వర్,అప్ప వీరప్ప, బుచ్చయ్య,నరేందర్,రామ్ రెడ్డి,పెంటయ్య,రవీందర్ రెడ్డి,నాగరాజు,యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటరులో పోషణ పక్షం వారోత్సవాలు

### ఐసిడిఎస్ సూపర్వైజర్లు శంకరమ్మ నిర్మల అధ్వర్యంలో ..



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం విలాసాగర్ బూరుగుపల్లి గ్రామం అంగన్వాడీ సెంటర్లలో ఫోషణ పక్షం వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు శంకరమ్మ నిర్మల కిశోరబలికలకు తాళ్లాలకు పౌష్టిక ఆహారం తీసుకోవాలి ఇల్లలలో దొరికే పండ్లు ఆకుకూరలు కురగాయలు పప్పులు బెల్లం లాంటివి తీసుకుంటే కిశోర బాలికల్లో ఇచారు పిల్లలతో అని సూచనలు మెరుగవుతుంది పిల్లలతో తల్లులతో ప్రతిజ్ఞ చేపించారు ఈ కార్యక్రమం లో ప్రదానఉపాధ్యాయులు శ్రీనివాస్ జ్యోష్ణరాణి శమంతకమణి స్వర్ణలత కార్యదర్శి ఎం శ్రీనివాస్ అంగన్వాడి టీచర్లు లక్ష్మీ రాజేశ్వరి వజ్రమ్మ శైలజ కవిత బూరుగుపల్లి అంగన్వాడి టీచర్లు పుష్పలత రాజేశ్వరి ఆశ వర్కర్లు భారతి గర్భిణి స్త్రీలు తల్లులు కిశోరబాలికలు పాల్గొన్నారు.

## నిరుపేద వివాహ కుటుంబానికి చేయూతనిచ్చిన మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




50 కిలోల బియ్యం అందించి నూతన వధువును ఆశీర్వదించిన స్థానిక 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ రాజు

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నక్క విజయ–కీ.శే. శంకర్ కూతురు ప్రేమల హర్షిత్ పాల్ వివాహం సందర్భంగా స్థానిక 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ 50 కిలోల బియ్యం అందించి నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వధువు బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్ ఎర్రం మల్లయ్య కొక్కుల నర్సయ్య చారీ మున్సిపల్ సిబ్బంది మరియు వధువు బంధువులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఎంపీసీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 145వ ర్యాంకు సాధించిన స్వజిత విశ్వమితి

**భిక్కనూర్ (రాజంపేట) ఏప్రిల్ 22 (నీలగిరి వార్త)**




రాజంపేట మండల కేంద్రానికి చెందిన గుంటుకు స్వజిత విశ్వమితి ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 461 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 145వ ర్యాంకు సాధించి తన గ్రామానికి, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచింది. హైదరాబాద్ మలక్‌పేటలోని ఎస్సార్ గాయత్రి జూనియర్ కాలేజీలో చదువుతూ ఈ ఘనతను అందుకుంది. స్వజిత తల్లిదండ్రులు గుంటుకు సతీష్ కుమార్ మరియు సిపర్న దంపతులు తమ కుమార్తె విద్యాభివృద్ధికి అందించిన అపారమైన మద్దతు ఈ విజయానికి మూలాధారంగా నిలిచింది. ఆమె కఠిన శ్రమ, అంకితభావం, గురువుల మార్గదర్శనం ఈ ఫలితానికి తోడ్పడిన ముఖ్య కారణాలు. స్వజిత ఈ ర్యాంకును సాధించిన సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలోని గ్రామస్థులు ఆనందోత్సాహాలతో ఆమెను ఘనంగా సన్మానించారు. ఆమె విజయం గ్రామ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనీ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని స్థానిక పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆకాంక్షించారు. ఈ విజయం తన కలల దిశగా వేసిన మైలురాయిగా భావిస్తున్నట్లు పేర్కొంది. స్వజిత సాధించిన ఈ ర్యాంకు విద్యార్థులకు కఠిన శ్రమ, అంకితభావం, దృఢ సంకల్పం ఎంత ముఖ్యమో తెలియజేస్తోంది. ఆమె విజయంతో రాజంపేట మండల కేంద్రం గర్వపడే విధంగా మారింది.

## కుల వృత్తులు కనుమరుగై చితికి పోతున్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ, బీసీ ఈబీసీల బ్రతుకుల బాగుకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

### బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమొదంకై ఢిల్లీలో దీక్ష చేపట్టిన సిద్దేశ్వర్ దీక్షను కేంద్ర మంత్రుల హామీతో విరమింపజేయాలి..

### రాజీవ్ యువవికాసం పథకం ద్వార సబ్సిడీపై ఇచ్చే రుణాలు పెంచాలి....

### -పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
అత్యంత వెనుకబడిన వర్గాలయిన ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ ఈబీసీ కులాలకు చెందిన కులవృత్తులకు ఆదరణ ఆర్థిక సహాయం కరువై రోజు రోజుకు కుల చేతి వృత్తులు కనుమరుగై, ఉపాధి కోల్పోయి జీవనోపాధి కష్టంగా మారి బ్రతుకే బరువై కొన్ని కుటుంబాలు గల్ఫ్ దేశాలకు వెళ్ళుచున్నారని, మరి కొన్ని కుటుంబాలు దిక్కు తోచక ఉపాధి లేక చిన్న చిన్న కుటుంబాల బ్రతుకులు చితికి పోతున్నాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.
అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల కుల వృత్తులు యధావిధిగా కొనసాగుటకు అంతరించిపోతున్న వివిధ కులాల కుల చేతి వృత్తులకు పూర్వ వైభవం వచ్చుటకు,గతంలో మాదిరిగా కుల చేతి వృత్తులు చేసుకుంటూ దర్జాగా జీవనాన్ని సాగించుటకు గాను కులాల వారీగా ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి తగినన్ని నిధులు కేటాయించాలని గతంలో మంజూరు చేసిన ఫెడరేషన్లను ఆర్థిక కార్పొరేషన్లు గా మార్చాలని కార్పొరేషన్లకు విధి విధానాలను నిర్ణయించి పాలక మండల్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రాజీవ్ యువవికాసం పథకం పేరుతో సబ్సిడీ రుణాలను ఇచ్చేందుకు ముందుకు వచ్చి బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, బీసీ, ఈబీసీ తదితర బీసీ సాధి కారిత సంఘం హర్షిస్తుందని నరేందర్ అన్నారు. ఈ రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధికి ఇచ్చే సబ్సిడీ రుణం రూ.4 లక్షలు కులవృత్తికి సంబంధించిన మిషనరీల కొనుగోలుకు ఏమాత్రం సరిపోనందున సబ్సిడీ రుణాలను మరింత పెంచాలని కులాల వారిగా అన్ని కులాలకు ఆర్థిక కార్పొరేషన్లు ఉన్నచో అట్టి కార్పొరేషన్ల ద్వార గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు సబ్సిడీ ద్వార రుణం తీసుకోవచ్చునని గత అసెంబ్లీ ఎన్నికల్లో కార్పొరే షన్ల ద్వార అత్యంత వెనుకబడిన వర్గాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి అట్టి కార్పొరేషన్ల ద్వార యువతకు రూ.10 లక్షల వరకు పూచీకత్తు లేకుండా వడ్డీ లేని రుణాలను అందిస్తామని కామారెడ్డి సభలో సీఎం ప్రకటించిన విషయాన్ని నరేందర్ గుర్తు చేశారు. రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులు చట్టబద్ధంగా శాస్త్రీయంగా ఆమోదం పొందాలని గత 20 రోజులనుండి డిల్లీలో ఆమరణ నిరహార దీక్ష చేపట్టిన బీసీ హిందూ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ ఆరోగ్య పరిస్తితి విషమించకమిందే కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ హామీ ఇచ్చి దీక్షను విరమింపజేయాలని కేంద్ర మంత్రులకుపొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.



## అంగన్వాడి సెంటర్‌లో పోషణ పక్షం పక్వాడా ఉత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
ఐసిడిఎస్ సీడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ రూరల్ శాత్రజుపల్లి అంగన్వాడి సెంటర్లలో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మరియు సూపర్వైజర్ నిర్మల ఆదేశాల మేరకు ఈనెల 8 నుండి 22 వరకు జరిగిన పోషణ పక్షం వారోత్సవాలు ముగింపు సందర్భంగా శాత్రజుపల్లి అనుపురం అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్ష ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు మరియు చిన్న పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు పోషకాలు మరిము తక్కువ బరువుతో ఎక్కువ బలాన్ని ఇచ్చే ఆహార పదార్థాలు గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే పిల్లల ఎదుగుదల తక్కువ ఉన్న వాళ్లకు బరువులు కొలతలు నిర్వహించారు పోషణ విలువ పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలు బాలంతలు తీసుకోవాలి అని అంగన్వాడి టీచర్లు తెలిపారు కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జి.అరుణ లక్ష్మీ నరసమ్మ .విమల ఉజ్వల తదితర టీచర్లు ఆశ వర్కర్లు హెల్త్ సిబ్బంది ఏఎన్ఎం రిబ్కా ఆశ వర్కర్లు వజ్ర వసంత గర్భిణి స్త్రీలు బాలింతలు ఆయలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం

### పూర్తి కుటుంబం తీవ్ర నష్టానికి గురి

### ఎస్సై మహేష్ కుమార్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**
రేపల్లెవాడ గ్రామానికి చెందిన కుమ్మరి పెద్ద నాగయ్య నివాసమైన గుడిసెలో 13వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలిపోవడంతో గుడిసె పూర్తిగా కాలిపోయి తీవ్ర ఆస్తి నష్టం జరిగింది. ఈ ప్రమాదంలో పెద్ద నాగయ్య తన కూతురు యశోద, అల్లుడు తిరుపతి మరియు మనవళ్లు నవీన్, జశ్వంత్‌తో కలసి నివసించేవారు. ప్రమాదం అనంతరం కుటుంబానికి కట్టుబట్టలు తప్ప మరేమీ మిగలలేదు. ఆ కుటుంబం ప్రస్తుతం అతి దుర్భర పరిస్థితుల్లో ఉంది. ప్రమాద విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ మహేష్ ఘటన స్థలాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు వెంటనే బ్లాంకెట్లు మరియు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కుటుంబానికి తోచినంత సహాయం చేయడానికి దాతలు



ముందుకు రావాలని కోరారు.
సహాయం అందించదలచిన వారు కింది ఖాతా ద్వారా తమ విరాళాన్ని పంపించవచ్చు:
పెద్ద నాగయ్య – ఎస్‌బీఐ ఖాతా సంఖ్య: 34338243777
%×ఖీూజ% కోడ్: %ూదీ×చీ0020118.
%అని ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ సహాయం చేయాలని తెలియజేయడం జరిగింది.

## మన బలం చూపించే సమయం ఆసన్నమైంది

### ఛలో వరంగల్ సభకు గ్రామీణ ప్రాంతాల నుండి గులాబీ దండు కదలాలి

### వేములవాడ రూరల్ మండల నాయకులతో కెసిఆర్ సభ పోస్టర్ ఆవిష్కరించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
ఈనెల 27 ఆదివారం నాడు ఛలో వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ వద్ద కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో వేములవాడ రూరల్ మండల కేంద్రం నుండి కార్యకర్తలందరూ కలిసికట్టుగా రావాలని వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని బహిరంగ సభ వేదిక ద్వారా కెసిఆర్ ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. అనంతరం చల్మెడ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డిలు నాయకులతో కలిసి బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గోస్కుల రవి సీనియర్ నాయకులు మండల ప్రజాపతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలలో అన్నప్రాసన మరియు గ్రాడ్యుయేషన్ డే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో
ఈనెల 8 నుండి 22 తారీకు వరకు జరిగిన పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా రుద్రంగి మండల కేంద్రంలోని రుద్రంగి నాలుగవ అంగన్వాడి కేంద్రం మరియు గైది గుట్ట తండా చింతామణి తండా మానాల అంగన్వాడి కేంద్రాలలో అన్నప్రాసన మరియు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది మనిషి యొక్క మెదడు అభివృద్ధి 85% జరుగుతుంది అని ఈ మొదటి 1000 రోజులలో పిల్లల యొక్క బరువు ఎత్తు మరియు అభివృద్ధి మైలురాళ్లను పర్యవేక్షణ చేసినట్లయితే చిన్నతనంలో వచ్చే లోపాలను నివారించవచ్చు అని తెలియజేయడం జరిగింది అంగన్వాడి కేంద్రంలో జరుగుతున్నటువంటి పూర్వ ప్రాథమిక విద్యా ప్రాముఖ్యతను గురించి తెలియజేయడం జరిగింది ఇందులో భాగంగా పిల్లల యొక్క ఐదు డెవలప్మెంట్ అనగా శారీరక అభివృద్ధి మానసిక ,భాషాభివృద్ధి సృజనాత్మకత సామాజిక అభివృద్ధిలు అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే కార్యక్రమాల ద్వారా జరుగుతాయని తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రంలో జరిగే ఆటపాటల విద్య ద్వారా పిల్లల కు ఎలాంటి ఒత్తిడి ప్రభావం ఉండదు అని తెలియజేయడం జరిగింది .ఇందులో భాగంగా పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జ్యోతి శారద



అనసూయ కవిత సరిత మంజుల నిర్మల గంగామణి ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు మాధవి వందన మరియు తల్లులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు, ర్యాలీ





**బిక్కనూర్ ఏప్రిల్ 22 (నీలగిరి వార్త)**
బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో కల్తీ కల్లు మరియు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు మరియు ర్యాలీ ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ నుంచి జంగంపల్లి బస్టాండ్ వరకు జరిగిన ఈ కార్యక్రమం నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ మరియు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో డీఎస్పీ నార్కోటిక్ పుష్ప కుమార్, బిక్కనూరు ఎస్ఐ ఆంజనేయులు, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అధికారులు మోహిద్దీన్, బలరాజ్, దోమకొండ హెల్త్ డిపార్ట్‌మెంట్ మెడికల్ ఆఫీసర్ డా. విజయ మహాలక్ష్మి, సూపర్‌వైజర్ వై.డి. మంజూర్, గంగామణి, ఎఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కల్తీ కల్లు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం గ్రామస్తుల్లో సానుకూల స్పందనను రేకెత్తించింది.

## గులాబీ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :ఏప్రిల్ 22:**
బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి సాయంత్రం 6 గంటలకు రామగుండం పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం పట్టణ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్మిక నేత కౌశిక హరి ,స్థానిక 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముదం శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## వజ్రోత్సవ సభను విజయవంతం చేయాలి: గంప గోవర్ధన్





**భిక్కనూర్ ఏప్రిల్ 22 (నీలగిరి వార్త)**
భిక్కనూర్ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్‌లోని ఎల్కతుర్తి వద్ద జరిగే భారత రాష్ట్ర సమితి వజ్రోత్సవ సభలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యకర్తల భాగస్వామ్యమే పార్టీ బలానికి నిదర్శనమని ఆయన తెలిపారు. వజ్రోత్సవ సభ ద్వారా ప్రజలకు పార్టీ పాలనలో సాధించిన విజయాలను వివరించేందుకు ఇదొక గొప్ప అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహభరితంగా సమావేశాన్ని కొనసాగించారు.

## షంషి గూడ పాఠశాలకు ప్రింటర్ అందించిన బి ఎస్ ఎన్ కిరణ్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

షంసిగూడలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రింటింగ్‌కి చాలా ఇబ్బంది అవుతుందని చెప్పి మన బిఎస్ఎన్ కిరణ్ యాదవ్ ని కోరడం జరిగినది తక్షణమే స్పందించి రెండు ప్రింటింగ్ మిషన్ అందించడం జరిగినది. అక్కడ ఉన్న పిల్లలతో మాట్లాడుతూ మీరు చాలా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరుకున్నారు, స్కూల్ తరఫున ఇంకేమన్నా ఇబ్బందులు ఉంటే తక్షణమే స్పందిస్తాను అని చెప్పి హామీ ఇవ్వడం జరిగినది. ఇందులో పాల్గొన్నవారు విద్యార్థి నాయకులు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యశ్వంత్, శేర్లింగంపల్లి నియోజవర్గ రాజు అమలవలస ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలి.. సిపిఐ రామకృష్ణ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. ప్రేమ్ నగర్ శాఖ మహాసభ. ఈరోజు. బి నారాయణ అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రామకృష్ణ. శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి. ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు.. కే సుధాకర్. పాల్గొన్నారు

సిపిఐ రామకృష్ణ మాట్లాడుతూ. ప్రభుత్వాలు ఎన్ని వచ్చి... మారిన. పేదలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం. డబల్ బెడ్ రూమ్ లు ఇస్తామని గొప్పలు చెప్పినారు. పది సంవత్సరాల పాలనలో ఒక డబల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న. ఈ ప్రభుత్వం. డబల్ బెడ్ రూమ్లు ఇవ్వడంలో ఆలస్యం చేస్తా ఉన్నారు. ప్రేమ్ నగర్ లో నివాసముంటున్న. ఇల్లు లేని నిరుపేదలకు. వెంటనే డబల్ బెడ్ రూమ్ సాంక్షన్ చేయాలని. సిపిఐ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది . ఈ మహాసభలో. కే సుధాకర్. శ్రీరామస్వామి. ఎస్ కొండలయ్య వెంకటేష్. క్రాంతి. వెంకటేష్. సాయి తేజ. ధర్నా సల్మాన్. రఘు తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ అనంతరం సిపిఐ రామకృష్ణ ప్రకటించడం జరిగింది . ప్రేమ్ నగర్ కార్యదర్శిగా. టి. రఘు. సహాయ కార్యదర్శిగా భాస్కరును ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా. వెంకటేష్. రమేష్ తదితరులు ఎన్నుకున్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా సహకార అధికారి రామ్ మోహన్



బిక్కనూరు ఏప్రిల్ 22 (నీలగిరి వార్త)

బిక్కనూరు మండల పరిధిలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి రామ్ మోహన్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన టెంటు, తాగునీటి సౌకర్యం, రికార్డుల నిర్వహణ వంటి ఏర్పాట్లను జాగ్రత్తగా పరిశీలించారు. కేంద్రం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన రామ్ మోహన్, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధికారి రమేష్, మానిటరింగ్ అధికారి నాగేష్, సంఘ సీఈఓ మోహన్ గౌడ్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం రైతులకు సకాలంలో, సమర్థవంతంగా సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తుందని అధికారులు తెలిపారు. రైతుల సౌకర్యం కోసం మరిన్ని మెరుగైన ఏర్పాట్లు చేపట్టాలని, కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని రామ్ మోహన్ సూచించారు. ఈ సందర్శన రైతుల్లో విశ్వాసం పెంచి, సానుకూల స్పందనను రేకెత్తించింది. సంప్రదించండి: పిపిసి పెద్దమల్లారెడ్డి కొనుగోలు కేంద్రం లేదా స్థానిక సహకార సంఘం.

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా పట్టణ పోలీస్ మరియు ఆర్ అండ్ బి పర్యవేక్షణ





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రాంతం లో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా మంగళవారం రోజున వేములవాడ పట్టణ పోలీస్ మరియు ఆర్ అండ్ బి పర్యవేక్షణలో వేములవాడ నంది కమాన్ చౌరస్తా నుండి ఆరెపల్లి కోదురుపాక బ్రిడ్జి వరకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండెందుకు మూల మలుపుల వద్ద ఇండికేషన్ లైట్లను సూచిక బోర్డులను ఏర్పాటు చేయుటకు వేములవాడ పట్టణ ఎస్సై రమేశ్ ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆర్అండ్ బి ఈఈ వెంకటరమణయ్య డిఇ సత్తయ్య స్థలాలను పరిశీలించడం జరిగింది ఇందులో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దయ, కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలి

### గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లోనీ శ్రీ శ్రీ కోమటికుంట కట్ట మైసమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు .అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నానని తెలిపారు.

గ్రామ దేవతలను పూజించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమని అన్ని అన్నారు.అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం లో పాల్గొనడం అదృష్ట కరం అన్నారు. గచ్చిబౌలి డివిజన్ లో ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ గర్,తాజ్ నగర్, సోఫా కాలనీ సొసైటీ అధ్యక్షులు విఠల్ గారు,సీనియర్ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, కృష్ణ, మహేష్, సుమన్, శ్రీకాంత్, రామ్ రెడ్డి , నవీన్, ధనుజయ్ ,ఎన్టీఆర్ నగర్, తాజ్ నగర్,సోఫా కాలనీ వాసులు,భక్తులు,పిల్లలు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,స్థానిక నేతలు, కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ర్యాంకులు సాధించిన వేములవాడ మైనార్టీ గురుకుల విద్యార్థులు

### ఎంఎల్టీ మొదటి సంవత్సరంలో స్టేట్ మేదటి ర్యాంక్ హేమంత్ 500కి గాను 496

### టీజీఎంఆర్ఎస్ జెసి ప్రిన్సిపాల్ పి లక్ష్మినారాయణ





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంఎల్టీ మొదటి సంవత్సరంలో స్టేట్ మేదటి ర్యాంక్ హేమంత్ 500కి గాను 496 ఎల్ఎండిటి మొదటి సంవత్సరంలో ఆదిల్ షరీఫ్‌కి 500కి 483 సాధించి రాష్ట్ర రెండవ ర్యాంకులు సాధించారు. రెండవ సంవత్సరం లో ఎల్ఎండిటి లో ఎండీ షారుక్ 1000కి 969, ఎండిటి లో సంజయ్ 1000 కి 962 తో రాష్ట్ర ర్యాంకులు సాధించారు. వీటితో పాటు రెండవ సంవత్సరం లో 31 కి గాను 16 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సాధారణ విద్యార్థులను సైతం రాష్ట్ర ర్యాంకర్లు గా తీర్చిదిద్దిన గురుకులం అని టీజీఎంఆర్ఎస్ జెసి ప్రిన్సిపాల్ పి లక్ష్మినారాయణ తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాంకులు సాధించడంలో కృషి చేసిన కళాశాల లెక్చరర్లను ప్రిన్సిపల్ మరియు సహోపాధ్యాయులు ఉన్నత అధికారులు అభినందించారు.

## 27న నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు

### వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్‌లో వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ వద్ద బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆధ్వర్యంలో ఈ నెల 27 న నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి సెస్ డైరెక్టర్ ఆకుల దేవ రాజం గడ్డం హన్మండ్లు కటకం మల్లేశం వెల్మ బాల్ రెడ్డి మండల మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు అందరు కలసి బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు ఇచట లింగంపల్లి దేవయ్య తిరుపతి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్‌పై మహిళ ఆత్మహత్య యత్నం

### కాపాడిన బ్లూ కోల్ట్ పోలీసులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి టౌన్ బ్లూ కోల్ట్ పోలీసుల వేగమైన స్పందనతో మహిళ ప్రాణాపాయం నుండి బయటపడింది.కామారెడ్డి టౌన్ బ్లూ కోల్ట్ సిబ్బంది సాహసోపేత చర్యకు ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర అభినందించారు. తేదీ 21.04.2025 నాడు రాత్రి సుమారు 21:20 గంటల సమయంలో, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూ కోల్ట్-1 బృందంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పిసి-2577 బీ. నరసింహులు మరియు హోంగార్డు హెచ్ జి-412 ఆర్. వసంత్‌కు డ్యూటీ సమయంలో ఒక అత్యవసర కాల్ వచ్చింది. ఆ కాల్‌లో, జయశంకర్ కాలనీ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ఒక మహిళ ఆత్మహత్యకు యత్నిస్తున్నట్టు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే సదరు బ్లూ కోల్ట్ బృందం వేగంగా స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని, ఆ మహిళ ను రైల్వే ట్రాక్‌పై నుండి సురక్షితంగా రక్షించారు.

తదనంతరం బాధిత మహిళకు మానసిక స్థైర్యం కలిగించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి, తగిన పర్యవేక్షణ కోసం ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఈ ఘటనలో సమయస్ఫూర్తితో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన బ్లూ కోల్ట్ సిబ్బందిని జిల్లా ఎస్పి శ్రీ యం.రాజేష్ చంద్ర, హృదయపూర్వకంగా అభినందించారు.

## ఇంటర్ ఫెయిల్ అయ్యానని మనస్థాపంతో విద్యార్థి అదృశ్యం

### మిస్సింగ్ కేస్ నమోదు చేసిన ఎస్ఐ వెంకట్రాజం




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో నేడు వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన తుమ్మనపల్లి ఈశ్వర్ రెండు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యానని మనస్థాపనతో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఈశ్వర్ తల్లి తుమ్మనపల్లి భాగ్యలక్ష్మి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై వెంకట్రాజం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

గంటల వ్యవధిలోనే విద్యార్థి ఆచూకీ చేదించిన వేములవాడ పోలీసులుఈశ్వర్ అనే విద్యార్థినిలి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పచెప్పిన పోలీసులపై ప్రశంసల వర్షం

వేములవాడ పట్టణం బద్దీ పోచమ్మ వీధికి చెందిన తుమ్మన పెల్లి ఈశ్వర్ అనే యువకుడు అదృశ్యం అయ్యాడు. అయితే ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యేడనే మనస్థాపానికి గురై ఇంటి నుండి వెళ్లిపోయినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు...కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి గంటల వ్యవధిలోనే విద్యార్థి ఆచూకీ కనుకొన్న వేములవాడ పోలీసులపై ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి



తాండూరు / ఏప్రిల్ 22 :

తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వినాయక గ్రూప్ ఏం డి విట్టల్ నాయక్ , కిష్టమ్మ (టీచర్ )దంపతులకు ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రాత్రి తాండూరులో వినాయక కాన్వెక్షన్లో వివాహం చేసుకుని 25 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకున్నారు. వేడుకలకు మహేందర్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారణం పురుషోత్తం రావు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ పాఠశాలకు స్కూల్ బ్యాగులు అందజేసిన దాతలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి 35 వ వార్డు పరిధిలోనీ కాకతీయ నగర్‌లో గల మండల పరిషత్ పాఠశాలలో దాతలు అందజేసిన విద్యార్థుల అవసరాలను పాఠశాల విద్యార్థులకు అందజేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అనంతరం విద్యార్థులఅవసరాలనుదృష్టిలో పెట్టుకొని వ్యయ ప్రయాసాలకు ఓర్చి ముందుకువచ్చిన దాతలను సన్మానించడం జరిగింది.

## పర్యాటకులపై దాడిని ఖండించిన బిజెపి నాయకులు డాక్టర్ చికోటి ప్రవీణ్ కుమార్



నీలగిరి వార్త:-

జమ్మూకాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లా పహాల్గంలో పర్యాటకుల మీద జరిగిన ఉగ్ర దాడిని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డా. చికోటి ప్రవీణ్ గారు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటూ, క్షతగాత్రులై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## కామారెడ్డి యువజన సంఘం అధ్యక్షుడు పెన్సిల్ వారు శ్రీకాంత్ ను ఘనంగా సన్మానం చేసిన నాయకులు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయమున కామారెడ్డి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా ఆధ్వర్యంలో ఈరోజు అమ్మవారి యొక్క జయంతి ఉత్సవాలు 06/05/25 నుండి 07/05/25 జరుగు కార్యక్రమాల గురించి ఈ రోజు చర్చించడం జరిగింది. అలాగే నూతనంగా ఎన్నుకోబడిన ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పెన్సిల్ వార్ శ్రీకాంత్ గారిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు యాద నాగేశ్వరరావు గారు, పట్టణ మాజీ అధ్యక్షులు కొండా బైరయ్య గారు, సెక్రెటరీ కూర శ్రీనివాస్ గారు, కోశాధికారి విశ్వనాధుల రాజేందర్ గారు, పి ఆర్ ఓ వలపి శెట్టి భాస్కర్ గారు,నూకల ఉదయ్ గారు, కస్తూరి నరహరి గారు, పార్శి కామిశెట్టి గారు, పార్శి గంగరాజు, వివిధ గల్లి సంఘాల అధ్యక్షులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించిన

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి.**

హనుమకొండ నీలగిరి వార్త.



మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి హనుమకొండ రామ్ నగర్ లో తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు రాంనగర్ లోని తమ నివాసానికి చేరుకుని తమ సమస్యలను విన్నవించారు. వారి సాధకబాధకాలను సహృదయంతో విని సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ, ఏ సమస్యలున్నా ఎలాంటి పైరవీలు చేయకుండా ఆఫీస్ కి వచ్చి తనను సంప్రదించవచ్చునని ప్రజలకు స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాలజీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చేస్తాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రేవంత్ రెడ్డి మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వారికి భరోసానిచ్చారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ నీలగిరి వార్త.



హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే గారి నివాస క్యాంప్ కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 01, 02, 03,14, 43 డివిజన్ల పరిధిలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 52 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు 13లక్షల 99 వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం అన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని, పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని, ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని సుధీర ప్రాంతాల నుంచి నా దగ్గరికి డబ్బులు ఖర్చు రాకుండా మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 01, 02, 03, 14, 43, డివిజన్ల పరిధిలో ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తస్మా జాగ్రత్త అంటున్నా మట్టేవాడ పోలీస్

వరంగల్ సిటీ నీలగిరి వార్త.




నగరంలో కొంతమంది నకిలీ బంగార మూటలు తిరుగుతున్నాయని సమాచారం మేరకు మటువాడ ఇన్స్పెక్టర్ గోపి వారి యొక్క విన్నపం నగరంలో ఉన్న బంగారు షాపులు ఇతర వ్యాపారస్తులు నకిలీ బంగారం వారు షాప్ వద్దకు వచ్చి తమరితో పరిచయం ఏర్పాటు చేసుకొని మాకు బంగారం దొరికిందని మిమ్మల్ని మాయమాటల్లో పెట్టి మీ వద్ద పెద్ద నగదును కాజేసే ప్రయత్నం చేస్తున్నారు కావున దయచేసి నగర ప్రజలు ఇట్లాంటి ఎవరైనా వ్యక్తులు వచ్చి మా దగ్గర బంగారం ఉంది అని మేము అమ్ముతామని చెప్పడం ఎవరైనా మీ దగ్గరికి వస్తే వెంటనే మీరు మాకు సంప్రదించగలరు.

## మహిళా సాధికారత కమిటీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



లోక్ సభ, రాజ్యసభ సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన మహిళా సాధికారత కమిటీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ని సభ్యుర్యాలుగా నియమించారు. ఈ మేరకు లోక్ సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ ఒక బులెటిన్ విడుదల చేశారు. కమిటీ చైర్ పర్సన్ గా దగ్గుబాటి పురందేశ్వరి నియమితులయ్యారు. లోక్ సభ నుండి లవ్లీ ఆనంద్ మరో 17 మంది సభ్యులు ఉన్నారు. రాజ్యసభ నుండి సంగీతా బల్వంత్ సహా 9 మంది సభ్యులు ఉన్నారు.

## సస్పెండ్ చేయించాడు అనే ఆక్రోషంతో యువకుడి హత్య



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తన బంధువుతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి కానిస్టేబుళ్ సస్పెండ్కు కారణమైన సాయి ప్రకాశ్ అనే యువకుడుని దారుణంగా హత్య చేసిన కానిస్టేబుల్తో సహ ఐదుగురిని అరెస్టు చేసిన హన్మకొండ పోలీసులు. వీరి నుండి పోలీసులు నిందితులు వినియోగించిన ఒక కారు, రెండు ఆటోలు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఎయిర్ పిస్తోల్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1.ప్రస్తుతం ములుగు వెంటాపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాషబోయిన శ్రీనివాస్, చింతగట్టు,హన్మకొండ జిల్లా,2. దేవిలీ సాయి, గుంటూరు జిల్లా, ఆ.ప్ర, 3. ఆలోత్ అరుణ్కుమార్ అలియాస్ పండు, హన్మకొండ, 4.సబావత్ అఖిల్ నాయక్, హన్మకొండ, 5. రాజు, హన్మకొండ, 6.చింతం నిర్మల, వెంటాపురం (వాజేడు), ములుగు జిల్లాకు చేందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ నెల 15వ తారీకున రాత్రి 11 గంటల నుండి ములుగు జిల్లా, వెంటాపురం(వాజేడు) ప్రాంతానికి చెందిన చిడెం సాయి ప్రకాశ్ (మృతుడు) హన్మకొండ అదృష్యమైనట్లుగా వచ్చిన ఫిర్యాదుపై హన్మకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా అదృష్యమైన యువకుడి బంధువులు ఇచ్చిన సమచారంతో పోలీసులు గతంలో మృతుడితో మనస్పర్థలు వున్న ములుగు వెంకటాపురం కానిస్టేబుల్ శ్రీనివాస్పై అనుమానం వ్యక్తం చేసుడంతో, పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని పోలీసులు నిందితుల్లో ఒకడైన దేవిలీ సాయిని హన్మకొండ బస్టాండ్లో అదుపులో తీసుకోని విచారించగా, మిగితా నిందితులు అందరు వరంగల్ కోర్టు వెనుక భాగంలో అటోలో వున్నట్లుగా ఇచ్చిన సమాచారంతో మరో నలుగురు నిందితులను అరెస్టు చేయగా, మహిళా నిందితురాలు నిర్మలను హన్మకొండ బస్టాండ్లో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా. ప్రధాన నిందితుడైన కానిస్టేబుల్ శ్రీనివాస్ 2009 హైదరాబాద్లో కానిస్టేబుల్గా ఎంపికై పరస్పర బదిలీల్లో నిందితుడు హన్మకొండ బదిలీ అయినాడు. మరికొద్ది రోజులకు 317 జి.ఓ ప్రకారం మరోమారు శ్రీనివాస్ ములుగు జిల్లాకు వాజేడ్ వెంకటాపురం పోలీస్ స్టేషన్ బదిలీ అయినాడు. నిందితుడు ఈ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహించే సమయంలో ఇదే ప్రాంతంలో నివసించే మరో నిందితురాలు నిర్మలతో పరిచయం ఏర్పడిరది. ఈ పరిచయం కాస్తా ఆక్రమ సంబంధంగా మారటంతో నిందితురాలి బంధువు వరసకు కొడుకైన మృతుడు సాయి ప్రకాశ్తో పాటు నిందితురాని భర్త అమె బంధువులు కానిస్టేబుల్ శ్రీనివాస్ వ్యవహరంపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పోలీస్ అధికారులు కానిస్టేబుల్ శ్రీనివాస్ను సస్పెండ్ చేసారు. కొద్ది కాలం అనంతరం ప్రధాన నిందితుడు శ్రీనివాస్ తిరిగి గత ఏడాది డిసెంబర్ మాసంలో విధుల్లో చేరాడు. తనపై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి సస్పెండ్ కారణమైన మృతుడి సాయి ప్రకాష్ కక్ష్య పెంచుకున్నా నిందితుడు శ్రీనివాస్ తగిన సమయం కోసం ఎదురు చూసాడు. ఈ నెల 15వ తేదిన నిందితురాలు నిర్మల తన మామాగారికి ఆరోగ్య పరీక్షలకై కొసం తన భర్తతో పాటు, సాయి ప్రకాశ్తో కలిసి హన్మకొండకు కారులో వచ్చినట్లుగా నిందితుడు శ్రీనివాస్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో, వెంటనే నిందితుడు శ్రీనివాస్ మిగితా నిందితులతో కల్సి అదే రోజు రాత్రి మృతుడు సాయి ప్రకాశ్ ఒంటరీగా ప్రయానిస్తున్న కారును ఆటో వెంబడిస్తూ సుమారు రాత్రి 11.30 సమయంలో నిందితులు గోపాల్పూర్ క్రాస్ రొడ్ వద్ద వున్న బేబి సైనిక్ స్కూల్ వద్ద నిందితులు కారు అడ్డగించి నిందితులు కారులో ఎక్కి కారును నడుపుతూ మృతుడు సాయి ప్రకాశ్ తీవ్రం కొట్టుకుంటూ హసన్పర్తి శివారు ప్రాంతంలో కారు అపి మృతుడు సాయి ప్రకాశ్ను నిందితులు శాలువతో గొంతుని బిగించి దారుణంగా హత్య చేసారు. హత్య అనంతరం నిందితులు మృతుడి కారులోనే హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెడు గడ్డ తండా గ్రామ శివారులోని ఓ బావిలో మృతుడి మృతదేహాన్ని పడవేసి నిందితులు తిరిగి వేలేరు మీదుగా హన్మకొండ ఏషియన్ మాల్ ప్రాంతంలో కార్ను పార్క్ చేసినట్లుగా నిందితులు పోలీసుల విచారణలో వెల్లడిరచారు.

మరుసటి రోజున మృతుడి మృతదేహాన్ని గుర్తించి జిల్లెడు గడ్డ తండా గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో అనుమా న్పడంగా మరణించిన వ్యక్తిగా హుస్నాబాద్ పోలీసులు కేసును నమోదు చేసుకున్నారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ సతీష్తో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ ప్రెస్ మీట్ లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ మనన్ భట్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సాహితీ ప్రభంజనం



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్ 22:

తెలంగాణ ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో ఇల్లందు సాహితీ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో డైరెక్టర్ ఎం సి నాగిరెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో నేర్చుకునేది ప్రతిదీ భవిష్యత్తులో మంచి సత్ఫలితాలను ఇస్తుందని అన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో యామనగండ్ల సమన్విత 993/1000 మార్కులతో రాష్ట్రస్థాయి 3వ ర్యాంకు, శివాని గుప్తా 992/1000 మార్కులతో 4వ ర్యాంకు, ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో షేక్ సోహేలా 988/1000 మార్కులు, అయన పుల్ప్రాడి 985/1000 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకును, ద్వితీయ సంవత్సరంలో సీఈసీ విభాగంలో ఎస్డి ఆసియా 952/1000 మార్కులను సాధించారని అన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సాదియా తన్వీర్ 465/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి 4వ స్థానంలోనూ, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బత్తిని కావ్య శ్రీ 461/470, పాసి గంగోత్రి 460/470 మార్కులు సాధించారని, ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో మహమ్మద్ షాహేస్తా 429/440 మార్కులు సాధించి ఇల్లందు పట్టణ ప్రథమ స్థానంలోనూ, మాహిన్ జబీన్ 427/440, షేక్ సమ 425/440 అత్యుత్త మ మార్కులు సాధించారన్నారు. సిఇసి విభాగంలో హర్షితా శర్మ 492/500 మార్కులతో రాష్ట్రస్థాయిలో 3వ స్థానంతో పాటు జిల్లా ప్రథమ స్థానం, గుగులోతు విఘ్నేష్ 491/500 మార్కులతో రాష్ట్రస్థాయి 4వ స్థానంతోపాటు జిల్లా ద్వితీయ స్థానంతో విజయఢంకా మ్రోగించారని అన్నారు. రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ర్యాంకులను సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుజ్జర్లపూడి రాంబాబు గారు, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాశ్వత పరిష్కారం కోసమే భూ భారతి చట్టం

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట, ఖానాపూర్ మండలాల రైతు వేదికల వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం -2025 అవగాహన సదస్సులకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. భూభారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా రెవెన్యూ అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ప్రజల భూ సమస్యలను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవ్వడమే కాకుండా భవిష్యత్తులో భూ సమస్యలు, భూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయన్నారు. ధరణి పేరుతో గతంలో గ్రామాల్లో విచ్చలవిడి చేశారని అన్నారు. వందల ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని, చిన్న చిన్న పేరు మార్పులకు కూడా తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారం లేకుండా చేసి జిల్లా కలెక్టర్ వద్ద అధికారాలను కేంద్రీకృతం చేసి సమస్యలను మరింత క్లిష్టతరం చేశారన్నారు. భూ భారతి చట్టం ద్వారా అధికారాలను తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారాలను అప్పగించారని. పెండింగ్ లో ఉన్న సాధాబైనామా లను క్లియర్ చేయాలని భూ భారతి చట్టంలో పేర్కొన్నామన్నారు. భూ భారతి చట్టం ద్వారా వారసత్వ హక్కుల్ని దరఖాస్తులను నెల రోజులలో పూర్తి చేయాలని చట్టంలో చేర్చామని, ధరణి పేరుతో గ్రామాల్లో భూ రికార్డులు లేకుండా చేశారన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులను నిర్వహించడం ద్వారా ఎవరైనా ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో పొందుపరిచామని అన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ 1971లో గల ఆర్ ఓ ఆర్ చట్టంలోని సమస్యలు ప్రక్షాళన చేసేందుకు 2020 లో ధరణి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని కానీ, రూల్స్ తీసుకు రాకపోవడం వలన కొన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పరిధిలో ఉండేది కాదని , భూ రికార్డుల ఏదైనా మార్పులు చేయాల్సి వస్తే కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం భూభారతి చట్టంతోపాటు రూల్స్ ను కూడా తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. అనేక సమస్య పరిష్కార మార్గాలను చూపించడం లో ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ చేయడానికి ముందు భూమి సర్వే మ్యాప్ తయారీ గతంలో లేదని, ప్రస్తుతం ఈ భూభారతిలో పట్టాదారు పాస్ పుస్తకంలో రైతుకు కలిగిన భూమి యొక్క మ్యాప్ కూడా పొందుపరచడం జరిగిందని, దీన్ని ప్రస్తుతము భూదార్ కార్డుగా పిలవబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలోనే విచారించాలనేది ఈ చట్టం లో అమలు అవుతుందని, 30 రోజుల లో వారసత్వ భూమి మ్యుటేషన్ చేయనట్లయితే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందని దానికి కారణం అధికారి అలసత్వంగా చూపబడుతుందని తద్వారా అధికారులు జవాబుదారీతనాన్ని అనుసరించేందుకుగా ఈ చట్టం తయారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి , ఆర్డీవో ఉమారాణి , మండల ప్రత్యేక అధికారులు బాలకృష్ణ, సౌజన్య, తహసిల్దార్లు ఫణి కుమార్, కిరణ్ , ఎంపీడీవోలు మండల అగ్రికల్చర్ అధికారులు తో పాటు నర్సంపేట మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమ్మర్ స్పెషల్ డాన్స్ కోచింగ్ ప్రారంభం

ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్ 22:




వేసవి సెలవులలో 45 రోజుల పాటు స్పెషల్ డాన్స్ కోచింగ్ ను నేటి ప్రారంభిస్తున్నట్లు వెంకట్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు కదారి వెంకటేష్, ఎం అరుణ్, కే రాజేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చిన వేసవి సెలవులు దుర్వినియోగం చేసుకోకుండా డాన్స్ పై మక్కువ ఉన్నవారు వెంకట్ డాన్స్ ఇన్స్టిట్యూట్ ఇచ్చే కోచింగ్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణంలోని స్థానిక ఎమ్మార్జీ నారాయణ పాఠశాలలో 45 రోజుల పాటు ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి 9 గంటల వరకు సమ్మర్ స్పెషల్ డాన్స్ కోచింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫోక్, వెస్ట్రన్, బ్రేక్, హిపాప్, సాల్సా మొదలైన డ్యాన్సులు సీనియర్ డాన్స్ మాస్టర్ వచ్చే నేర్పించబడుతున్నట్లు తెలిపారు. దూర ప్రాంతం నుండి వచ్చే వారికి ఆటో సౌకర్యం కూడా ఉందన్నారు. డాన్స్ కోచింగ్ అనంతరం డాన్స్ నేర్చుకున్న పిల్లలతో గ్రాండ్ గా డాన్స్ షో సైతం నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 8374579497, 852879764, 9391393695 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఏడుగురికి సామాజిక సేవ శిక్ష 29 మందికి జరిమానా




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి లో, వరంగల్ పోలీస్ కమీషనర్ సంప్రీత్ సింగ్ ఉూ ు. సత్యనారాయణూూ పర్యవేక్షణ లో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసు లో పట్టుబడిన(36) మంది వ్యక్తులను, మేజిస్ట్రేట్ అబ్బోజు. వేంకటేశం ఎదుట హాజరు పరచగా, =1 దరాంసాత్ యోగేశ్వర్ o/శ్రీ, బాలు, ఖస్రవ. 29,వృత్తి. డ్రైవర్ తీ/శీ చెన్నారావు పేట,వరంగల్, =2.బైరి నర్సింహ o/శీ వీరయ్య, ఖస్రవ.33,వృత్తి. ప్రైవేటు ఉద్యోగి తీ/శీ హుస్నాబాద్ , సిద్దిపేట, =3.పాశం నాగార్జున o/శీ రవి, ఖస్రవ.35,వృత్తి. ౹ాజ్ యశీఎ, తీ/శీ ఖిలా, వరంగల్,=4.పాలే మహేష్ o/శీ బాబు, ఖస్రవ.26,వృత్తి. డ్రైవర్, తీ/శీ మహారాష్ట్ర,=5.బానోథ్ శ్రీను o/శీ బాలు, ఖస్రవ. 34,వృత్తి. డ్రైవర్ తీ/శీ రంగశాయిపేట్, వరంగల్,=6.వద్దేపల్లి శ్రీనివాస్ o/శీ సత్తయ్య ఖస్రవ.29,వృత్తి. వ్యాపారం తీ/శీ మంచెరియల్,=7.మొహ్మద్ ఫయాజ్ o/శీ రియాజ్, ఖస్రవ.21, వృత్తి. డ్రైవర్, తీ/శీ ములుగు లకు (2) జైలు శిక్ష పడగా హుజురాబాద్ సబ్ జైలుకు పంపి, మిగత (29) మంది వ్యక్తులకు 41,500/-రూపాయల జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన (03) వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా వారికి 2,000/-రూపాయల జరిమానా ను విధించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.

## వేసవి వడగాలుల నియంత్రణకు చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

స్టాఫ్ రిపోర్టర్ వరంగల్.

వేసవి వడగాలుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో వేసవి వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణితో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వడగాలులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. జూలై వరకు ఆశా కార్యకర్తల నుంచి జిల్లాస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వడగాలుల వల్ల వచ్చే ప్రమాదాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. సమ్మర్కు సంబంధించి జిల్లా, మండలస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. స్వచ్ఛంధ సంస్థల సహకారంతో ముఖ్యమైన పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చల్లని తాగునీరు, చాలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సాంస్కృతిక సారధి కళాకారులతో వడగాల్పులపై ప్రచారం చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రా ల్లో టీచర్ల ద్వారా గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి సమయాలను మార్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు,ఆర్టీసీ బస్ స్టాండ్ లలో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని,పశువులు సంచరించే ముఖ్య కూడలలో నీటి కుండీలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి , జెడ్పి సీఈఓ రామి రెడ్డి, డిఎంహెచ్ఓ సాంబశివరావు, పిడి హౌసింగ్ గణపతి, డిసిఓ నీరజ, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణిలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**మంత్రి కొండా సురేఖ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. మంగళవారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో ఎర్త్ డే - స్టూడెంట్, యూత్ ఇన్ యాక్షన్ పోస్టర్ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి సమస్త జీవరాశులకూ ఆధారమని పేర్కొన్నారు. పుడమి తల్లి మానవాళి జీవనానికి అవసరమై గాలి, నీరు, ఆహారం, ఉపాధి కల్పిస్తోందన్నారు. వాతావరణ మార్పులు వంటి ఇతరత్రా చర్యలతో ప్రకృతి వనరులు విధ్వంసానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధనాలు, గ్రీన్హౌస్ వాయువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని సూచించారు. అలాగే, సౌర-పవన విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధనాలను పెంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో భూమిని కాపాడుకునేందుకు సోలార్ ఎనర్జీ చాలా అవసరమని, సోలార్ ఎనర్జీని ప్రోత్సాహించేందుకు దేవాదాయ శాఖకు చెందిన భూముల వినియోగంపై చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి సురేఖ తెలిపారు. ప్రతి ఒక్కరూ సోలార్ ఎనర్జీని వినియోగించుకునే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాని ఆమె పిలుపునిచ్చారు.

# ముదిగొండ మండలం మేడేపల్లిలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అధికారులు



ముదిగొండ నీలగిరి వార్త ఏప్రిల్ 22.

ముదిగొండ మండల పరిధిలోని మేడేపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం పరిశీలించారు. సోసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు జరుగుతున్న సన్న రకం వరి ధాన్యం నిల్వలు, రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాలు, కేంద్రంలో తూకం, రికార్డింగ్ ప్రక్రియలను వారు పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న అధికారులు, బిల్లుల చెల్లింపులు తక్షణమే జరిగేలా ట్యాబ్లో వివరాలను వెంటనే నమోదు చేయాలని సూచించారు. సేకరణ ప్రక్రియ ఎలాంటి గందరగోళం లేకుండా సాగాలంటూ అధికారులను ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశాల నేపథ్యంలో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని, ధాన్యం తీసుకొచ్చిన వెంటనే తూకం వేసి లారీల్లో లోడ్ చేసి మిల్లులకు పంపించాలని తెలిపారు. ధాన్యం లోడింగ్, అన్లోడింగ్ చర్యలు మిల్లుల వద్ద వెంటనే పూర్తయ్యేలా పర్యవేక్షణ అవసరమని అన్నారు. ప్రతి కేంద్రానికి సరిపడా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, సొసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య, పసుపులేటి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ సన్నబియ్యం అక్రమ రవాణా

**పట్టుకున్న పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు**

నీలగిరి వార్త /ఏప్రిల్ 22/నల్గొండ జిల్లా ప్రతినిధి :





శంకర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం కూడా పక్కదారి పడుతున్నాయి. బియ్యం దందా చేసేవారు కార్లలో అక్రమ రవాణా చేస్తున్నారు ఈ సంఘటన మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి గ్రామ శివారులో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మిర్యాలగూడ వైపు ఇండికా కారులో సన్నబియ్యం బస్తాల మూటాలు ఉన్నాయి. పోలీసులు చూసి కార్ డ్రైవర్ వేగం పెంచి పారిపోతుండగా పట్టుకున్నారు. మూడు క్వింటాల పిడిఎఫ్ రేషన్ బియ్యం కారులో ఉన్నాయి కాగా కార్ డ్రైవర్ కొండేటి అశోక్ కారు ఓనర్ సైదమ్మ బస్తాలు మోయడానికి వెళ్లిన వ్యక్తి కుంచాల రాజు పై కేసు నమోదు చేశారు. వీరు ఉట్లపల్లి గ్రామం తో పాటు పలుచోట్ల 10 కిలో బియ్యం చొప్పున కొనుగోలు చేసి మిర్యాలగూడలో గుర్తుతెలియని వ్యక్తులకు 15 రూపాయలకు అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి కార్ సీజ్ చేసినట్లు తెలిపారు

# ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని చేరుపల్లి ప్రణతి

**ప్రాథమిక విద్య లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్**

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ కరస్పాండెంట్ చేరిపల్లి రాజేష్ రమ్య ల కుమార్తె చేరుపల్లి ప్రణతి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 462/470 మార్కులు సాధించింది. నర్సరీ నుండి నాలుగవ తరగతి వరకు ప్రాథమిక విద్యా లిటిల్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో విద్యను అభ్యసించి 5 నుంచి 10 వరకు మునుగోడు బిసి బాలికల గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించి హైదరాబాద్ లోని ఎన్ టిఆర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసి నేడు విడుదలైన ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ప్రణతికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో పిన్నం వర్షితకు రాష్ట్రస్థాయిలో ర్యాంక్

**పేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం**

నీలగిరి వార్త / ఏప్రిల్ 22/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్



తెలంగాణ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో హైదరాబాద్ కు చెందిన పిన్నం వెంకటేశ్వర్లు, శ్రీదేవిలా రెండవ కుమార్తె వర్షిత కు మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించినది వెంకటేశ్వర్లకు ముగ్గురు( ఆడపిల్లలు ) అయినా ఆటో నడుపుతూ జీవనం గడుపుతూ పిల్లలను మంచి స్థాయిలో చూడాలని పట్టుదలతో ప్రైవేట్ కళాశాల నారాయణ)కాలేజీ లో రాష్ట్రస్థాయిలో ర్యాంకు వచ్చినందుకు గాను తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# స్టేట్ ర్యాంకర్ ను అభినందించిన ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్

**గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినీలను అభినందించి శాలువతో ఘన సన్మానం**

**దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ . రాము చౌహాన్**

దేవరకొండ నీలగిరి వార్త



రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిన గిరిజన విద్యార్థినిలను దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్ మంగళవారం అభినందించి శాలువాతో సన్మానించారు. దేవరకొండ గిరిజన బాలికల గురుకుల కళాశాలలో 2024 25 సంవత్సరానికి గాను ద్వితీయ ప్రథమ సంవత్సరం ఫలితాలలో కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కేతావత్ అఖిల బైపిసి 996/1000, మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేస్తుందని విషయాన్ని తెలుసుకున్న దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ తన కార్యాలయ సిబ్బందితో కలిసి విద్యార్థినిని అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు అందించారు. ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎంపీసీ విభాగంలో జటావత్ కృష్ణవేణికి 467/470 సాధించడం జరిగింది. ఇరువురిని అభినందించి తెలియజేసి మాట్లాడుతూ బాలికలు ఐఏఎస్ ఐపీఎస్ సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కళ్యాణి , ఎల్ఐసి అధికారులు లక్ష్మీనారాయణ, నరేందర్, ఆంజనేయులు, ఫాహీమ్, సామాజిక కార్యకర్త ముసిని అంజన్, అధ్యాపకులు ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్రు నయనాల మధ్య కానిస్టేబుల్ రాంబాబు అంత్యక్రియలు





మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరి వార్త:, ఏప్రిల్ 22

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో 65వ నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మునగాల గ్రామానికి చెందిన నారగాని రాంబాబు(42) మృతిచెందగా మంగళవారం రాంబాబు మృతదేహాన్ని సూర్యాపేట ఏరియా హాస్పిటల్ నందు కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ,జిల్లా ఎస్పీ నర్సింహ సందర్శించి మృతుడి మృతదేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, అనంతరం ఎస్పీ నరసింహ మృతి చెందిన రాంబాబు దహన సంస్కారాల నిమిత్తం ప్రభుత్వం నుండి అందించే 30 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, మృతుడి రాంబాబు మృతదేహాన్ని ఏరియా హాస్పిటల్ నుండి స్థానిక పోలీసులు అంబులెన్స్ లో రాంబాబు నివాసానికి తరలించగా అప్పటికే రాంబాబు నివాసంలో భారీగా చేరుకున్న ఆయన బంధుమిత్రులు, గ్రామ ప్రజలు మరియు సహచర పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున ఆయన మృతదేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, ఈ సందర్భంగా మృతుడి నివాసం నందు బంధుమిత్రుల రోదనాలతో ఆ ప్రాంతమంతా తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి, స్మశానం నందు రాంబాబు అంత్యక్రియలను పోలీసు అధికారిక లాంచనాలతో నిర్వహించగా రాంబాబు మృతదేహంపై కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి,మునగాల సి.ఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ మరియు స్థానిక కోదాడ డివిజనల్ సిఐలు, ఎస్ఐలు, మరియు పోలీస్ సిబ్బంది పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# భూ భారతి చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలి : జిల్లా రెవిన్యూ అధికారి పద్మశ్రీ.





**ముదిగొండలో భూ భారతి అవగాహన సదస్సు విజయవంతం.**

ముదిగొండ నీలగిరి వార్త ఏప్రిల్ 22.

ముదిగొండ మండల కేంద్రంలోని నవతేజ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మధిర వ్యవసాయ సంచాలకులు రవిచంద్ర, వ్యవసాయ అధికారి వేణు యాదవ్, స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా రైతులు తమ భూ సమస్యలపై ఏడాది కాలం లోపు పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, భూములకు ఆధార్ కార్డులా ప్రత్యేక భూదార్ సంఖ్యలు కేటాయిస్తామని పేర్కొన్నారు. మే మొదటి వారంలో గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. సదస్సులో పాల్గొన్న రైతులు తమ భూ సమస్యలపై అధికారులను ప్రశ్నించగా, వారు ప్రొజెక్టర్ సహాయంతో వివరాలు సమర్పిస్తూ సందేహాల నివృత్తి చేశారు. అనంతరం రైతుల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా మహిళ జూనియర్ కాలేజీ విద్యార్థినికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



వరంగల్ నగరంలోని కొత్తవాడ లోని ఏకశిలా జూనియర్ కాలేజ్ కి చెందిన ఎంపీసీ ఫస్టియర్ విద్యార్థిని పొక్కుల శ్రీ కావ్యకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 470 గాను 468 స్టేట్ బ్యాంక్ మార్కులతో స్టేట్ సాధించింది స్టేట్ ర్యాంకు సాధించిన శ్రీ కావ్యను కాలేజీ ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి పూల బొకే తో శుభాకాంక్షలు తెలిపారు. పొక్కుల శ్రీ కావ్య నివాసము గిర్మాజీపేట శ్రీ కావ్య తండ్రి రజనీకాంత్ తండ్రి వృత్తి కూరగాయల వ్యాపారం, తల్లి కవిత ప్రైవేట్ స్కూల్ టీచర్ గా పని చేస్తున్నారు. కావ్యకు రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడంతో కాలేజీ అధ్యాపకులు ప్రముఖులకు తోపాటు బంధువులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

# కార్పొరేట్ కు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు

**డి డబ్ల్యు ఓ రాజమణి.**

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



రాష్ట్రంలోని కార్పొరేట్ ఫ్రీ ప్రైమరీ స్కూల్ లకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని డి డబ్ల్యు ఓ రాజమణి అన్నారు. మంగళవారం వరంగల్ నగరంలోని ఎల్బీనగర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వరంగల్ మండల స్థాయిలో జరిగిన పోషణ పక్షం కార్యక్రమానికి నాలుగు సెక్టర్ లోని అంగన్వాడి కేంద్రాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఫ్రీ ప్రైమరీ స్కూల్ పిల్లలకు కథలు పాటలు జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన పోటీలు నిర్వహించగా 14వ డివిజన్ కు చెందిన పైడిపల్లి సెక్టార్ ఎనుమాముల ఐదవ అంగన్వాడీ సెంటర్ కు చెందిన యాశ్విత, ఆద్య లు అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు పొందారు. ఈ సందర్భంగా డి డబ్ల్యు ఓ రాజమణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నందున పిల్లలను పంపించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ విద్య సూపర్వైజర్ లావణ్య అంగన్వాడీ టీచర్ లత పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్లో ముగిసిన వేలం పాట

దేవరకొండ నీలగిరి వార్త

అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ నల్గొండ పర్యవేక్షణలో, దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్లో (13) వాహనాల వేలం నిర్వహించబడిందని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఎం.వి.ఐ అప్సెట్ ధర: 1,77,000/- వేలం మొత్తం: 2,68,000/- అదనపు జీఎస్టీ మొత్తం 48,240/- సేకరించిన మొత్తం: 3,16,240/- తరువాత, మేము (2200) కిలోల నల్ల బెల్లం మరియు పటికను ధ్వంసం చేసాము, ఇవి వివిధ కేసుల్లో చిక్కుకున్నాయి మరియు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు (03) మంది వ్యక్తులను బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు .

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిల ప్రభంజనం

**ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చాటిన విద్యార్థినిలు**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. బైపీసీ విభాగంలో ఫరీదా నీదా విద్యార్థిని 986 / 1000 మార్కులు సాధించగా ఎంపీసీ విభాగంలో పట్టణానికి చెందిన చిలుకూరి అక్షర వెంకటేశ్వర 982/1000 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో 82% బైపీసీ లో 70% హెచ్ఇసిలో 60% సీఈసీ లో 52% విద్యార్థులు వృత్తివిద్య కోర్సులో సంపాది శాతం ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. కొన్ని సబ్జెక్టులో విద్యార్థినీలు 100కు 100% మార్కులు సాధించి రికార్డులను నెలకొల్పారు. ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులను ప్రిన్సిపాల్ ఇతర అధ్యాపక బృందం అభినందించారు.

# ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 982 మార్కులు సాధించిన సోమపంగు శ్రీనిధి

**పేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం సోమపంగు శ్రీనిధి**





మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 22

మునగాల: మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామానికి చెందిన సోమపంగు లక్ష్మయ్య, చంద్రకళ, కూతురు సోమపంగు శ్రీనిధి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 1000 మార్కులకు గాను982 మార్కులు సాధించింది, ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు కోదాడ సిటీ సెంటర్ స్కూల్లో చదివారు,ఇంటర్ ప్రగతి జూనియర్ కాలేజ్ నల్గొండలో చదివి 982 మార్కులను సాధించడం జరిగింది, మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామ ప్రజలు తల్లిదండ్రులకు, చదువుకున్న శ్రీనిధికి శుభాకాంక్షలు తెలియజేశారు, కష్టపడి ఉన్నత చదువులు చదివి మరెన్నో విజయాలు సాధించాలని పలువురు ప్రశంసించారు, అంతేకాకుండా శ్రీనిధి, రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబంలో జన్మించిన, ఆణిముత్యం ప్రభుత్వం సహకారంతో ఉన్నతమైన విద్యను అభ్యసించాలనిఉంది, ఇలాంటి విద్యార్థికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించాలని తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తెలియజేశారు.

# ఇంటర్ ద్వితీయ ప్రధమ ఫలితాలలో దేవరకొండ భవిత కళాశాల విద్యార్థుల ప్రతిభ

దేవరకొండ భవిత జూనియర్ కళాశాల లో ఇంటర్ ఫలితాలలో భవిత జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం కొనసాగింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పట్టణంలోని భవిత కళాశాల 2024 25 ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి గాను ఎంపీసీ విభాగంలో ఎన్ మౌనిక 975/1000, డి దివ్య తేజ, ఎంపీసీ 970/1000, అలియా సిద్దిక,బైపిసి 936/1000 మార్కులు సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం శివాత్మిక 456/570, సిహెచ్ చరణ్ ఎంపీసీ 440/470, ఎన్ వైష్ణవి బైపిసి 347/440, మార్కులు సాధించి ప్రభంజనాన్ని సూచించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు డివిజన్ స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయ దుందుభి మోగించాలని వారికి వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి కళాశాల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.







